# MASTER C.V.V.

***B.R.T.R. Yoga Samacharam No. 1 - 10***
Editor : ***P.S.R. Sarma***
Associate Editors :
***R. Krishna Murthy, J. Narayana Murthy***

## CONTENTS

గురు ప్రశంస ........................................................ 3
యోగ స్కూలు - ఒంగోలు - యోగ థియరి నోట్సు............... 9
మాస్టరు సి.వి.వి. నవంబరు 09 మాసోత్సవం ................... 20
జనరల్ ప్రేయర్ ..................................................... 23
మాస్టర్ సి.వి.వి. యోగ ఫ్రెండ్స్ సొసైటి,
గుంటూరు వారి డిసెంబర్ కాల్ ................................... 27
1909 డిసెంబర్ యోగ కాన్ఫరెన్స్, పిడుగురాళ్ళ................. 29
M.T.A. Letters ........................................................... 31
MTA నుండి మీడియములకు సూచనలు - సలహాలు,
ఆజ్ఞలు - అనుజ్ఞలు ................................................ 35

**B.R.T.R. YOGA SAMACHARA KENDRAM**
5-63, R.M.S.Colony, **Tadepalli - 522 501.**
Phone : 08645 - 273740, Cell : 9849530824
**website : www.yogam.org**

## EDITORIAL

We pray the most reverred gracious and worshipful Master C.V.V. to bless us all with purity, pure love, sympathy and co-operation.

# గురు ప్రశంస

మా గురుదేవులు మాస్టర్ యం.బి.యస్. (మారెళ్ల బసవ శేషగిరిరావు గారు) 1907, డిసెంబర్ 2వ తేదీన జన్మించారు. వారి జయంతిని పురస్కరించుకొని పిడుగురాళ్ల యోగ స్కూలులో ప్రత్యేక యోగ ప్రార్ధనా సమావేశము నిర్వహింపబడింది. ఈ సందర్భములో వారిని భక్తిపూర్వకముగా స్మరిస్తూ, ఆ మహనీయుని ఆదర్శ జీవిత విశేషాలను కొన్ని తెలియచేస్తున్నాను.

లౌకికముగా వారు సామాన్యులే. మధ్యతరగతి కుటుంబములో పుట్టి, అనేక శ్రమలకోర్చి, గుంటూరు ఏ.సి. కాలేజిలో బి.ఎ. వరకు చదువుకొనిరి. ఆ రోజులలో గ్రేడ్యుయేషన్ వరకు చదివిన వారికి మంచి ఉద్యోగము సులభముగానే దొరికేది. కాని వారి విషయములో వేరుగా జరిగింది. 20 సం॥ల వయస్సులో ఒంగోలు యోగాస్కూలులో 1927 మార్చి 21వ తేదీన ఒంగోలు మాస్టర్‌గా సుప్రసిద్ధులైన, మైనంపాటి నరసింహం గారి వద్ద యోగములో చేరిరి. మైనంపాటి నరసింహం గారు మాస్టర్ సి.వి.వి.గారి యోగ మీడియములలో నొకరు. కుంభకోణం మాస్టర్ గారి తరువాత, అత్యంత ప్రతిభతో యోగ స్కూలును ఒంగోలులో 1927 నుండి 1940 వరకు నిర్వహించిన మహనీయులు వారు. 1922 నుండి 1927 వరకు వారు యోగస్కూలు పేరుతో యోగ కార్యక్రమములు నిర్వహించకపోయినా, అనేకమందికి యోగ ట్రీట్‌మెంట్ ద్వారా, రోగములు



C.V.V. (November'09).p65 Shreesai Graphics Finals 2

నయము చేసిరి. అట్టివారిలో కొందరు వీరివద్ద యోగములో చేరేవారు. మరికొందరు వీరిని గురించి వీరి అద్భుతశక్తులను గురించి, విని వీరికి శిష్యులైరి. 1927 నాటికే సుమారు 50 మంది వీరివద్ద యోగములో చేరిరి. బసవశేషగిరి రావుగారు యోగములో చేరిన రోజున, ఒంగోలు మాస్టర్‌గారు, ఏకాంతముగా వీరితో ఇట్లనిరి. "నేను మాస్టర్ సి.వి.వి.గారిని సాక్షాత్తు పరబ్రహ్మ స్వరూపముగా కొలుస్తాను. నీవును అట్లే చేయవలసినది" అప్పటినుండి బసవశేషగిరి రావు నరసింహం గారిని గురువు దేవులుగను సి.వి.వి. గారిని పరబ్రహ్మముగను భావించి యోగసాధన కొనసాగించిరి. నాడిగ్రంధములో వీరు వెనుకటి జన్మలో స్వామి వివేకానందునిగా చెప్పబడియున్నది. కనుకనే వీరు యోగములో చేరినది. అనేక దివ్యానుభూతులు కలగటం మొదలైనది. వారికి విజన్స్‌లో కుంభకోణము మాస్టర్‌గారు ఒంగోలు మాస్టర్‌గారు రూపములు వేరైనా, ఒక్కరేనని, కె.యమ్. గారి ప్రజ్ఞ యం.యన్.గారిలో ప్రవేశించి, యోగ కార్యక్రమమును నడిపించుచున్నదని రూఢి అయ్యెను. గురువుగారి ఎడ అచంచలమైన భక్తి విశ్వాసము, యోగ సాధనలో వీరికి కలిగెడు దివ్యానుభవములు – వీరిని, ఒంగోలు మాస్టర్ గారికి మిక్కిలి ప్రీతిపాత్రునిగ చేసెను. 1927 – 1934 మధ్య కాలములో వీరు ఒక యోగసాధకునిగ, అత్యున్నత స్థితికి చేరిరి. మాస్టర్‌గారితో ఐడెంటిఫై చేసికొనటము (తాదాత్మ్యమును పొందుట) వలన, తనలో స్థిరపడిన, మాస్టర్‌గారే తనను అనుక్షణము ముందుకు నడిపించు

చున్నారని, గైడ్ చేస్తున్నారని, నిత్యానుభూతి కలిగెడిది. ఇన్నర్ వాయిస్ (అంతరాత్మ ప్రబోధము) అనేది కూడా వీరిలో ఏర్పడెను. కనుకనే ఒంగోలు మాస్టర్‌గారు తన వద్ద యోగములో చేరిన వారందరిలో వీరినే అర్హులుగా ఎంచి, వీరికి తన అనంతరము, యోగ లక్ష్యసిద్ధికై జరుగవలసిన కార్యక్రమ నిర్వహణ కొరకు తగు శిక్షణ నొసగిరి. తాను శరీరము చాలించుటకు కొద్ది నెలల ముందు, తాను దగ్గరుండి యం.బి.యస్. గారిచే పిడుగురాళ్లలో 1939 డిసెంబర్‌లో యోగస్కూలు ప్రారంభింపచేసి ఆశీర్వదించిరి. గురువు గారి ఆజ్ఞానుసారము యం.బి.యస్. గారు ఏ ఉద్యోగము చేయక, తన జీవితమును పూర్తిగా యోగమునకు అంకితము చేసి 1939 నుండి 1960 వరకు పిడుగురాళ్లలో యోగస్కూలును ఆదర్శప్రాయముగ నిర్వహించిరి. వీరి వ్యక్తిత్వము మిక్కిలి ఉదాత్తమైనది. సజ్జనులు, సాధువర్తనులు, కరుణామయులు, ఆదర్శ యోగిగా వీరు తమ జీవితమును గడిపిరి. తన సంసార నౌక ఒడుదుడుకులు లేకుండా సాగిపోవుటకు భారమంతా మాస్టర్‌గారిపై వేసి, యోగసాధకులందించు కొద్దిపాటి ఆర్థిక సహాయముతో, జీవితమును సంతృప్తిగా గడిపిరి. వీరు యోగస్కూలు ప్రారంభించు నాటికే మాస్టర్ స్థితిని పొందిరి. ఐనను ఈ విషయమును బయటికి తెలియనీయక, ఒక యోగ కేంద్ర నిర్వాహకునిగా తన విధులను నిర్వర్తించిరి. వారు ప్రతి సంవత్సరము మే, డిసెంబరు, మార్చి, ఆగస్టు నెలలలో యోగ ప్రార్థనా సమావేశములు నిర్వహించెడివారు. యోగములో చేరు



C.V.V. (November'09).p65 Shreesai Graphics Finals 3

టకు వచ్చిన వారి అర్హతలను దివ్యదృష్టితో తెలిసికొని, అర్హులను యోగములో చేర్చుకొనెడివారు. మిగతా వారిని, వారి మనసు నొప్పింపకుండ తగు రీతిని సమాధానపరచి పంపెడివారు. యోగములో చేరిన సాధకులను, అన్ని విధముల కంటికి రెప్పవలె కాపాడుతూ, తగు సలహాలు ఇస్తూ, ఎప్పటికప్పుడు వారు ప్రాక్టీసు చేయవలసిన యోగములు, కోర్సులు ఇస్తూ, వారికి తాను పైనుండి పుష్కలముగా గ్రహించుచున్న మాస్టర్‌గారి కరుణను, వారికి అందచేస్తూ, యోగ సాధకులను స్పిరిచుయల్‌గా (యోగ పరంగా / ఆధ్యాత్మికముగా) డెవలప్ చేసెడివారు. యోగ సాధకులందరను కలుపుకొని పోవలసినదని గురువుగారు చెప్పిన సలహాను వారు అక్షరాలా పాటించిరి. సాధకులు శారీరకముగా, మానసికముగా కష్టముల పాలైనపుడు వారు గురువుగారిని ఆశ్రయించి తగు ఊరట పొందెడివారు. సాధకుల యోగానుభవములను డైరీలలో వ్రాసికొని రమ్మని తన వద్దకు వచ్చినపుడు అవి చదివి, వారే స్థితిలోనున్నారో, తెలిసికొని, యోగ పథములో ఇంకా ఉన్నత స్థితికి చేరటానికి తగు సూచనలను సలహాలను తెలియ చేసెడివారు. ప్రతి సాధకునికి గురువు గారు తనను ప్రత్యేక శ్రద్ధతో డెవలప్ చేయుచున్నారనే తృప్తి కలిగే విధంగా వారు నడచుకొనెడివారు. ఈ విధంగా యోగ సాధకులకు అండదండుగా నుండి, వారి ప్రేమాదరములను చూరగొని, ఒక ఆదర్శ గైడ్ (గురువు) వలె ముందుకు నడిపించిరి. యోగ స్కూలు నిర్వహణకు తోడు వీరు 'మాస్టర్ యం.బి.యస్.'గా సాధకులకు

సామాన్యముగా అంతుబట్టని యోగ కార్యక్రమము (Universary Yoga Working) ను నిర్వహించిరి. యోగ లక్ష్యము త్వరగా నెరవేరుటకై, తాను నిత్యము అపారముగా గ్రహించుచున్న అనంత ప్రాణశక్తిని, విశ్వములో జరుగవలసిన మార్పులు జరగటానికి సంకల్ప పూర్వక ప్రార్థనల (Invocation) ద్వారా విని యోగించెడివారు. భూమిలోని లోపములు సవరింపబడుట, గ్రహమండలములో, న్యూ డైరెక్ట్ లైన్ ప్రిన్సిపుల్స్ ప్రకారము జరుగవలసిన మార్పులు, గుడ్ డోమ్ యాక్టివిటి మైనర్ ట్రిపుల్ నుండి ఒక్కొక్క ప్లేనును ప్యూరిఫై చేస్తూ క్రిందికి దిగిరావటం – ఇవన్నీ విశ్వమునకు సంబంధించిన యోగ కార్యక్రమములు (Universal Yoga Programme) – ఇదే కార్యక్రమమును, 1910 నుండి 1922 వరకు మాస్టర్ సి.వి.వి. గారు, ఆ తరువాత ఒంగోలు మాస్టర్ గారు, ఆ తరువాత మాస్టర్ యం.బి.యస్. గారు నిర్వహించిరి. విశ్వములో యోగ వర్కింగ్ స్పీడ్ అందు కొంటున్న కొద్ది ప్రపంచములో సాంఘికముగా, రాజకీయముగా, పారిశ్రామికముగా, ఆర్థికముగా, మేధాపరంగా వైజ్ఞానికంగా అనేక మార్పులు వాటితోబాటు, దేశముల మధ్య సంఘర్షణలు, యుద్ధములు ప్రపంచ శాంతికి భంగము కలిగించు అనేక అనివార్య పరిస్థితులు జరగటం మనకు తెలిసిన విషయమే! రెండవ ప్రపంచ యుద్ధము తరువాత ప్రపంచ శాంతికి అనేక అవరోధము లేర్పడిన సమయములో, యోగ స్కూలు ఆవరణలో సుస్థిర విశ్వశాంతి కొరకు, శాంతి భవన నిర్మాణము జరుగ



C.V.V. (November'09).p65 Shreesai Graphics Finals 4

వలెనని, ఉద్దేశించి, ఆ భవనము యోగ స్కూలులో ఏ దిశలో ఎక్కడ నిర్మింపబడాలో, నిర్ణయించి, ఆ స్థలము యొక్క ప్లానును పొడవు వెడల్పు కొలతలతో సహా తన యోగ డైరీలో వ్రాసికొని, ఆ స్థలములో దీర్ఘచతురస్రాకారములో నేలపై బండలు పరిపించిరి. వారి కాలములో ఈ పని పూర్తి కాలేదు. మాస్టర్‌గారి సంకల్పము ప్రకారము 1986 ప్రాంతములో వారి కుమారులు మారెళ్ల నాగరాజుగారు, యోగస్కూలు నిర్వహించు రోజులలో కొందరు వదాన్యులైన యోగ సాధకులందించిన ఆర్థిక సహాయముతో నిర్దిష్టమైన ప్రదేశములో అంచెలంచెలుగా శాంతి భవన నిర్మాణము రూపుదిద్దుకొన్నది. 1986 నుండి నేటివరకు అన్ని యోగ ప్రార్థనా సమావేశములు ఈ శాంతి భవనములోనే చక్కగా జరుగుచున్నవి.

మాస్టర్ యం.బి.యస్.గారు సంకల్ప సిద్ధులు మహిమాన్వితులు. మహిమలు చూపి పేరు ప్రతిష్టలు, ధనము సంపాదించవలెననే ప్రాపంచిక వ్యామోహములకు వారతీతులు. వారు సాధకుల శ్రేయస్సు కొరకు, విశ్వ కల్యాణము కొరకు, యోగ కార్యక్రమము ముందుకు సాగిపోవుటకు ఏ పనిచేసినా నిరాడంబరముగా, సైలెంట్‌గా (అజ్ఞాతముగ) నిర్వహించెడివారు. ఐనను కొద్దిమంది సాధకులకు మాత్రమే తెలిసిన కొన్ని అలౌకిక సంఘటనలను (అద్భుతములను) వారు నిర్వహించిరి. ఒకే సమయములో ఒకేచోట అదే రూపములో విడివిడిగా కనబడుట, కొందరికి దివ్య స్వరూపముతో దర్శనమిచ్చుట, తన సంతానములో

ఒకరు ప్రాణాపాయ స్థితిలో నుండగా, సూక్ష్మ శరీరములో రాశి మండలమును దాటి మేజర్ ట్రిపుల్‌కు పైనగల ఆల్‌బిట్ స్థానము వరకు సూక్ష్మశరీరములో వెళ్ళి ప్లెంటి ఆఫ్ ప్రాణ తీసికొని వచ్చి శిశువును బ్రతికించుట, సాధకులకు ప్రార్థనా సమయములలో దివ్య శరీరముతో కనబడుట, కుంభకోణం మాస్టర్‌గారి ఫొటోలో ఎం.బి.ఎస్. గారి రూపముతో దర్శనము ఇచ్చుట. ఇలాంటి మహిమలెన్నో వారు చూపిరి. ఇప్పటికి సాధకుల యాస్ట్రల్ ఫీల్డ్‌లో (కలలలో, కనిపించి మాట్లాడుట, ఆశీర్వదించుట, కరుణా ప్రసారము చేయుట) చేయుచున్నారు. ఇవన్నీ మాస్టర్ స్థితికి చేరిన వారు తప్ప ఇతరులకు సాధ్యము కాదు. వీరికి దివ్యదృష్టి ఉండెడిది. వ్యక్తులను చూడగానే వారి భూత, వర్తమాన భవిష్యత్ విషయములు వీరికి గోచరించెడివి. అనేక సందర్భములలో కష్టములలోనున్న సాధకులు వారికి మొరపెట్టుకొనుటయో, లేక ఉత్తరం వ్రాయటమో చేసెడివారు. వెంటనే కాని ఆ ఉత్తరం వారికి చేరగానే కాని వారికి ఉపశమనము కలిగెడిది. గురుదేవులకు ఇదే నా నమస్సుంజలి.

**– ఆర్.కె.మూర్తి**

## యోగ స్కూలు - ఒంగోలు - యోగ థియరి నోట్సు

ఒంగోలు, యోగస్కూలులో ఒంగోలు మాస్టర్ గారు చెప్పిన యోగ నోట్సును వారి శిష్యులు అప్పటికప్పుడు గాని, తరువాత వారు చెప్పిన విషయములను మననము చేసికొని కాని వ్రాసికొనిన థియరి నోట్స్ నుండి యోగ సాధకుల కుపయుక్తమైన



C.V.V. (November'09).p65 Shreesai Graphics Finals 5

అంశములను ఇకముందు ధారావాహికముగా ప్రకటించుచున్నాము – సంపాదకులు.)

### T అమరత్వము (Immortality)

12.5.'29 – రాత్రి 10.00 – ఇంతవరకు మనము గ్రహముల ప్రభావమునకు లోబడి జీవించుచున్నాము. దీనిని విధి విధానమని కూడా అంటారు. గ్రహములు ప్రాణశక్తిని, ఆది (Origin) నుండి పరిమితముగా (Limited) గ్రహించి, దానిని మనకు వాటికి గల పరిమిత శక్తులతో అందించుచున్నవి. మానవ శరీరమునకు కల కొన్ని పరిమితులు లేక లోపముల వలన, మానవులు నేరుగా 'ఆది' నుండి ప్రాణశక్తిని గ్రహింప జాలకున్నారు. అందువలన ప్రాణశక్తిని మొదట గ్రహములు గ్రహించి, ఆ తరువాత మనకందించుచున్నారు. మానవుడు డైరెక్టుగా ఆది నుండి ప్రాణశక్తిని గ్రహించి అమరునిగా రూపొందుటకు, తద్వారా తాను పరబ్రహ్మ స్థితిని పొందుటకు, తగిన విధముగా, మానవ శరీరమును తీర్చిదిద్దుటకు, ఆ, ఆది పరబ్రహ్మమే మాస్టర్ సి.వి.వి.గా భూమిపై జన్మించి, ఈ నూతన యోగమును విశ్వమునకు ప్రసాదించినారు. మనకు ఆదితో లింకు ఏర్పడినపుడు, గ్రహములతో కల సంబంధము అంతమగును. మరియు మానవునికి శాశ్వతత్వము అమరత్వము లభించును.

13.5.'29 – ప్రస్తుత సృష్టిలో మానవునికి అనేక పరిమితులున్నవి. ఉదా॥ అమితముగా ఆహారము తీసుకొనిన అనేక

బాధలు కలుగును. అనగా మనకు సుఖము కలిగించు విషయములు, పరిమితముగా నున్నపుడే సుఖము నిచ్చును. పరిమితి దాటితే అవే మనకు దుఃఖదాయకము లగును. దీనివలన మనము తెలిసికొనవలసినదేమనగా, మానవుడు సుఖ జీవనము చేయవలెనని కోరుకున్నాను. పరిస్థితులు అనుకూలముగా లేవు. మన శరీరమునకు కల పరిమితులను మార్చ గలిగితే, అది సాధ్యమగును. మన యాస్ట్రల్ బాడి స్థూల శరీరమునకు నకలుగా ఉంటుంది. మానవుని మరణానంతరము, దేహము నశించినను, యాస్ట్రల్ శరీరము, మనము అనేక జన్మలు తీసికొనుటకు వీలు కల్పించుచున్నది. యోగ సాధన వలన మన యోగ వికాసము వలన, మనము జన్మరాహిత్య స్థితిని పరబ్రహ్మ స్థితిని, నిత్యానందమును పొందుటకు వీలున్నది. గర్భధారణ అను ప్రక్రియ స్త్రీ పురుషల కలయిక లేకుండగనే యాస్ట్రల ప్లేను వర్కింగు ద్వారా కూడా సాధ్యము. ఇలా జరగాలంటే సాధకుడు అత్యున్నత స్థితికి చేరి యుండాలి. పరబ్రహ్మము తనలో ప్రతిబింబించుచున్నట్లు వాని నిత్యానుభవమునకు రావాలి. శిశు నిర్మాణమునకు కావలసిన మూలకముల (Ingredients) కలయిక, అవి ఏవిధముగా శిశువు నిర్మాణమునకు దోహదము చేయును అనే విషయము తెలిసికొనకలిగితే, మనకు సృష్టి రహస్యము తెలిసినట్లే. అప్పుడే విశ్వములో సృష్టి ఎలా జరిగిందో మనకు తెలుస్తుంది.

19.5.29 (Stability) స్టెబిలిటి అనగా స్థిరము లేక అచలము ; రాశిచక్రము (Zodiac Belt) దీని శింశుమార చక్రమని కూడా అందురు.



C.V.V. (November'09).p65 Shreesai Graphics Finals 6

మనము దివ్యస్థితిని పొందినపుడు సెల్యులాయిడ్ బొమ్మలలో పెట్టిన దీపము బయటికి నాల్గువైపుల నుండి కనిపించునట్లు దివ్యమానవుని శరీరములో తేజస్సు కనిపించును.

మగత లేక గిడ్డినెస్ మూడు విధములు.

1) వేపర్ గిడ్డినెస్ – ఈ రకమైన మత్తు రాత్రి సమయములలో పని చేయును. ఉదా॥ నిద్రావస్థ – కలలు – మనలో కుండలిని చర్య వలన ఆలోచనలు ఏర్పడును. ఆలోచనలన్నియు జాగ్రతావస్థకు అందక, మానవునిలోనే గూడు కట్టుకొని ఉండి, ఆవిరిగా మారి నిద్రావస్థలో కలల రూపములో బయటపడును.

2) ప్రొడక్షన్ గిడ్డినెస్ – ఇది ఏకాంతముగా నున్నపుడు పని చేయును.

3) త్రోయింగ్ గిడ్డినెస్ – శబ్దము. దృశ్యము – కలిసియున్న మగత – మన యోగములో మెదడుకు సంబంధించిన ఈ మూడు రకములైన మగతలకు అతీతమైన స్థితిని పొందుటయే మన ప్రయత్నము మెమరి (జ్ఞప్తి) అనేది కేంద్రములో నుండును. మెమొరాండమ్ అనగా పరిధి మానవునికి శరీరమే – పరిధి. ఇట్లే భూమికి రాశిచక్రము మెమొరాండమ్ (పరిధి) మెమరి మెమరాండమ్‌ను తాకినపుడు వేపర్ గిడ్డినెస్ ఏర్పడును.



$360^0$ డిగ్రీలుగా విభజింపబడియున్నది. ఈ మూడు రకములైన గిడ్డినెస్ (మగతలను) కలిగించునది కుండలినియే. మనము చేయు పనులన్నింటిని గైడ్ చేయునది మనలోని స్టెబిలిటి లేక జీవాత్మ. ఇది హృదయ స్థానములో నున్నది. మన శరీరములో కుండలిని, స్టెబిలిటి ఉన్నవి. ఈ రెంటి మధ్యనున్నదే ఈథరిక్ బాడి. భూమి యొక్క మెమొరాండం భూమికి ప్రెషర్ (ఒత్తిడి) కలిగిస్తుంది. మానవుడు ఆ ఒత్తిడిని వాయు రూపములో గ్రహించినపుడు వేపర్ గిడ్డినెస్ ఏర్పడును. మానవుని మెమొరాండము వాని శరీరము చుట్టు అండాకారముగా ఏర్పడి యున్నది.

19.5.29 – ఇదివరలో జరిగిన వర్కు అంతా ఆరిజిన్ నెం.1కు సంబంధించినది. ఇదంతా ఇన్‌డైరెక్ట్‌గా (పరోక్షముగా) జరిగింది. స్వామి వారు (మాస్టర్ కె.ఎం.) రెండవ ఆరిజిన్‌ను ప్రారంభించి, డైరెక్ట్‌గా జరుపుచున్నారు. ఈ వర్కు సగము వారు పూర్తి చేసి, మిగిలిన సగము స్థూల శరీరములతోనున్న మాలో (మీడియములలో) ఉండి, మా ద్వారా జరుపుచున్నారు. ప్రథమములో ఇన్ డైరెక్ట్‌గా వర్కు జరిగినపుడు N (యన్) అను ఆకారము ఏర్పడినది. ఇప్పుడు డైరెక్ట్ వర్కు జరుగుచున్నప్పుడు / (ఏటవాలు గీత) ఏర్పడగా M ఏర్పడినది. ఈ రెంటిని కలిపి ఉచ్ఛరించిన 'నమ' అను శబ్దము యేర్పడును. దీనిని త్రిప్పి చదివిన 'మన' (యం.యన్.) అవుతుంది. నమ అంటే నమస్కారము. ఇదే రహస్యము మాస్టర్ గారి సింబల్‌లో కూడా



C.V.V. (November'09).p65 Shreesai Graphics Finals 7

ఉన్నది. ఎలాగనగా C (సి) అనే అక్షరము విశ్వమునకు సంకేతము. ఇప్పటివరకు జరిగిన వర్కు (సృష్టి) అంతా N ఆకారముగా నున్నది. C ప్రారంభము నుండి గీయబడిన ఏటవాలు రేఖ మాస్టర్ గారు ఆది నుండి భూమికి ప్లెంటి ప్రాణ కనెక్షనును ఇవ్వటమును సూచించును. ఈ మూడింటిని క్రమముగా గీచిన, చిత్రము (సింబల్) ఇలా యేర్పడును.




ఇదే మాస్టర్‌గారి సింబల్ దీనిని జాగ్రత్తగా గమనించిన సి.వి.వి. అనే అక్షరము లుండటము గమనించకలము. దీనిలో తెలుగు భాషలోని అచ్చులు హల్లులు కూడా ఉన్నవి.

తెలుగు హల్లులు :

'క' వర్గము – క ఖ గ ఘ జ

'చ' వర్గము – చ ఛ జ ఝ ఞ

'ట' వర్గము – ట ఠ డ ఢ ణ

'త' వర్గము – త థ ద ధ న

'ప' వర్గము – ప ఫ బ భ మ

సృష్టిలో కూడా 5 స్క్వేర్ల (వర్గముల వర్కు) పూర్తి ఐ ప్రస్తుతము 6వ స్క్వేర్ వర్కు జరుగుచున్నది. య, ర, ల, వ, శ, ష, స, హ – ఇవి అనునాసికములు.

మన యోగములో 10 దశలు (stages) ఉన్నవి. 1) ప్రవేశ (penetrate), 2) గతి (prolong), 3) వ్యాపక (spread) – ఈ మూడు రకములైన స్థితులు ముగిసినవి. 4) Rays కిరణములు ఈ వర్కు జరుగుచున్నది. 5) విజయ, 6) ఆరోగ్య, 7) భ్రిక్త, 8) రహిత, 9) తారక, 10) రాజయోగము.

20.5.'29 – మన శరీరములో 'స్వాధిష్ఠాన' చక్రము స్థితి (position) అంగ మూలస్థానము. మానవునకు తన మెమొరాండములోనే తప్ప ఇతరత్రా జ్ఞానము వృద్ధి అగుటకు అవకాశము లేదు.

లీడింగ్ అనగా – నూతన శక్తినిచ్చుట. ఆరిజిన్ నం.2 యోగ శక్తులను గ్రహములకు అందించగా, అవి తమ వంతుగా వాటిని మానవులకు అందచేయుచున్నవి. స్వామివారు గ్రహములను వశపరచుకొని 'ఇంతవరకు మీరు మానవులకు విధి విధానములో ప్రాణశక్తిని అందించటము ఎలాగు తప్పదు. ఇప్పుడు ఈ నూతన శక్తిని కూడా ఇవ్వవలసినది' అని ఆజ్ఞాపించిరి. ఆరిజిన్ నెం.1 వర్కు జరిగే విధానములో ప్రాణ శక్తి హయ్యర్ ప్లేన్స్ (సూపర్ యాస్ట్రల్ సిస్టమ్) నుండి గ్రహములకు ఇవ్వటం జరిగింది. అంతేకాని క్రిందనున్న ఫిజికల్ ప్లేనుకు అది అందలేదు. సృష్టిలోని ఈ లోపమును సవరించి ప్రాణశక్తిని ఫిజికల్ ప్లేనుకు (మానవులకు) డైరెక్టుగా అందించవలెననే సంకల్పము (view) తో ఆదిపరబ్రహ్మము మానవునిగా జన్మించి, ప్రాణశక్తిని నూతన యోగమార్గము ద్వారా



C.V.V. (November'09).p65 Shreesai Graphics Finals 8

ఫిజికల్ ప్లేన్‌కు అందించినారు. కాని ప్రస్తుతము భూమి, ఆ బ్రహ్మశక్తిని గ్రహించి తట్టుకొనుటకు తగిన స్థితిలో లేదు. కనుక ఈ భూమిని సంస్కరించి పైన చెప్పబడిన లోపములను సవరించినప్పుడే, భూమి ఆది నుండి వచ్చు ప్రాణశక్తిని గ్రహించు స్థితిని పొందును. కనుకనే యోగ వర్కింగ్‌లో ఈ కార్యక్రమము ప్రాముఖ్యత వహించినది. మాస్టర్‌గారు ఈ వర్కును చాలావరకు పూర్తిచేసినారు. ఇకపై తాను భూమిపై ఉంటే భూమి భరించే స్థితి లేనందున, స్థూల శరీరమును వదలి వేయవలసి వచ్చినది. ఈ సందర్భములో మరియొక విషయము గమనార్హము. మాస్టర్ గారు ఆడమెంటైన్ వాల్‌కు రెండవ వైపున వృత్తాకారములో రెండవ సగములో చేయవలసిన పనిని పూర్తి చేయుటకు, తాను శరీరమును వదలిరి. ఈ పని స్థూలశరీరముతో చేయ వీలు కాదు.

మన యోగము ఎప్పుడు ప్రారంభింపబడినది? టైపు చేయబడిన నోట్స్ 30వ పేజీలో యోగము 27.5.1910 తేదీన ప్రారంభింపబడినట్లున్నది. ఇట్లే మరికొన్ని చోట్ల వేరు వేరు తేది(లు) ఇవ్వబడినవి. 10.5.1910 అని, 12.5.1910 అని, 29.5.1910 అని. 23.7.1918 నాడు మాస్టర్ గారికి 'మెర్రి లైఫ్' మొదటిసారిగా అనుభూతమయ్యెను. 2-6-29 నాటికి మెర్రి లైఫ్‌డే నుండి 10 సంవత్సరములు 10 నెలల 10 రోజులు గడిచినవి. చీఫ్‌లైఫ్ – అనగా కష్టములు, సుఖములు కలిసియున్న జీవనము. ఇది గ్రహముల ద్వారా మనకు లభించును. మెర్రి

లైఫ్ – అంతా ఆనందమే. ఇది మనకు మన యోగము ద్వారా లభించవలసి యున్నది. ఈ స్థితికి చేరినపుడు, ఏ కోరికలుండవు. అంతా ప్లెంటి (ఎంత కావలెనంటే అంత) దీనినే క్లుప్తంగా ఇంగ్లీషులో P.W.D. అనవచ్చును. అనగా Plenty anhilates wanting and desire. మెర్రి ఇన్ చీఫ్ – సుఖ దుఃఖ మిశ్రమము మనము చివరగా 'ప్యూర్ మెర్రి లైఫ్' పొందెదము.




క్రింది హాఫ్‌కప్ (సగము)

మెర్రి లైఫ్‌తో కూడినది. ఇది శుక్రగ్రహము ద్వారా లభించ కలదు. పై సగము చీఫ్ లైఫ్. దీని లక్షణము ఒక వైపు ప్లెంటి ఆఫ్ ప్రాణ పొందుతూ, సుఖ దుఃఖములతో కూడిన జీవితము గడుపుట.

మెర్క్యురి ప్రిన్సిపుల్ : మెర్క్యురి అంటే పాదరసం. దీనికి అన్నివైపుల నుండి గ్రహించే శక్తి కలదు. అనగా ఒకవైపు తాకితే అన్ని వైపులకు పాకుతుంది. ఇదే విధంగా మనకు సంపూర్ణ యోగ వికాసము కలిగినపుడు నాల్గువైపుల ఏమి జరుగుచున్నది తెలియగలదు. అనగా మనకు All sided conscience లభించును. మెర్క్యురి అనగా మరియొక అర్థము. "బుద్ధి గ్రహము కనుక ఈ రెంటికి సంబంధమున్నది. బుధ గ్రహము బుద్ధికి సంకేతము.



C.V.V. (November'09).p65 Shreesai Graphics Finals 9

24.5.'29 – ముక్తి (Salvation పొందిన వారు నిర్మాణ కాయులు లేక బహిష్టత్యులు.

మెమరి మెమొరాండమ్‌ను తాకితే 'క్విల్' అవుతుంది. రాశిలోని ప్రతి డిగ్రీని కూడా క్విల్ అందురు.

మీనరాశికి ఎదురుగా నున్నది కన్యరాశి. క్విల్ మీనంలో బయలుదేరి, కన్యలో ప్రవేశించిన ఎడల, కన్యరాశిలో జననము కలుగును. గొప్ప వారందరు కన్యలగ్నములో జన్మించెదరు. మాస్టర్ సి.వి.వి. గారి జన్మలగ్నము కన్య, ఏసుక్రీస్తు కూడా అంతే. ఉత్తమ పురుషులు ఏ లగ్నములో జన్మించెదరో అదే లగ్నములో శరీరము చాలించెదరు. మాస్టర్ గారి విషయ ములోను ఇట్లే జరిగింది.

'స్టెబిలిటి' లేక జీవుడు అంగుష్ట (చేతి బొటనవ్రేలు) మాత్రుడుగా రొమ్ము గుంట క్రింద $1^1/_2$ (ఒకటిన్నర) అంగుళముల దిగువన ఉండును. ఒకసారి చుట్టు తిరిగి తాను బయలుదేరిన చోటుకు చేరుటయే మోక్షము. అప్పటికి అనుభవమంతా పూర్తియగును. ఈ సూత్రమును మన శరీరమునకు అన్వయించిన సహస్ర హారములో బయలుదేరి, ఇడనాడి ద్వారా కుండలినిని చేరి, పింగళనాడి ద్వారా తిరిగి సహస్రహారమును చేరుట. ఇదే విధంగా కుండలిని నుండి బయలుదేరి ఇడ ద్వారా సహస్ర హార చేరి 'పింగళ' ద్వారా కుండలినిని చేరుట.




26.5.'29 :




'A' - ఆది. దీనికి ముందు 'అనాది'. A నుండి ఒక అణువు అనుభవము గడించుటకై బయలుదేరి క్రిందికి దిగివచ్చి వరుసగా కె$_1$, కె$_2$, కె$_3$ క్షేత్రములలో అనుభవము పూర్తి చేసికొని, ఇప్పుడు నాల్గవ కుండలినిలో అనుభవమును తీసికొనుచున్నది. ఈ విధముగా 3 కుండలినులలో అనుభవము పూర్తియగు సరికి దానికి పై మూడు కోటింగ్స్ లేక పొరలు ఏర్పడినవి. ప్రస్తుతము అనుభవము 4వ కుండలినిలో జరుగుచున్నది.






C.V.V. (November'09).p65 Shreesai Graphics Finals 10

6వ స్క్వేర్‌లో ఇప్పుడు వర్కు జరుగుచున్నది. 5గురు పురుషులు 5 స్క్వేర్ల వర్కు పూర్తిచేసి వెళ్లిరి. 6వ పురుషుడు, ఆరవ ప్రకృతి ఇద్దరు కలిసి ఇప్పుడు సృష్టి కార్యక్రమము నిర్వహించుచున్నారు. 6వ స్క్వేర్‌లో సృష్టి బీజము 'ఓం' (ఓంకారము). మన గ్రంథములో వ్రాయబడినదంతయు ఈ ఆరవ స్క్వేర్‌లోనే జరిగిన విషయములై ఉన్నవి. వెనుక జరిగిన 5 స్క్వేర్ల వర్కుగాని, అంతకు పూర్వము కె$_1$, కె$_2$, కె$_3$ - 3 కోటింగులలో జరిగిన సృష్టిగాని ఇంతవరకు ఎవ్వరును తెలిసికొని యుండలేదు. మన మాస్టర్‌గారు మాత్రమే ఇదంతా తెలిసికొని యున్నారు.

## మాస్టరు సి.వి.వి. నవంబరు ౦లి మాసోత్సవం

మాస్టరు యోగ శతాబ్ది సందర్భమున మాస్టరు సి.వి.వి. యోగ క్షేత్రం (ఎం.ఎన్. బ్రాంచి) శివనగరు, వరంగల్లు వారు 2009 మే 29 నుంచి 2010 మే వరకు వివిధ ప్రాంతాలలో ప్రతినెల 29వ తేదీన నిర్వహించ తలపెట్టిన మాసోత్సవములను, మాస్టరు సి.వి.వి. యోగ క్షేత్రం (యం.యన్.బ్రాంచి) కల్యాణదుర్గం రోడ్డు, అనంతపురం వారి సారధ్యంలో శ్రీ డి.వి.హనుమంతరావు (వరంగల్లు) వారి ఆధ్వర్యంలో 2009 మే 29వ తేదీ ఆదివారం అనంతపురం జిల్లాలోని ప్రముఖ పుణ్యస్థలం, యాత్రాస్థలం "హేమావతి" గ్రామంలో పెద్ద ఎత్తున

నిర్వహించారు. 29వ తేది ఉదయం జరిగిన జనరల్ ప్రేయరుకు ముందుగా శ్రీ హనుమంతరావుగారు ఆహుతులైన సాధకులందరకూ స్వాగతం పలుకుతూ ఇట్టి మాసోత్సవములు గత నెలలలో ప్రతి 29వ తేదీన హనుమకొండ, వరంగల్లు, హైదరాబాద్, కరీంనగర్, కాళేశ్వరం క్షేత్రాలలో బహుళా నందంగా నిర్వహించి మాస్టరు యోగ విశిష్టతను తెలియ పర్చామని ఈ వరుసక్రమంలో నేడు ఈ పుణ్యక్షేత్రం "హేమావతి" శివక్షేత్రంలో అనంతపురం యోగ సాధకుల అభిమతం మేరకు ఇక్కడ ఈ నవంబరు మాసోత్సవం ఏర్పాటు చేశారని తెలియ పర్చారు.

ప్రార్థనలు మూడు పూటలా చేయించారు. చాలా అద్భుతంగా ఉదయం – సాయంత్రం ప్రార్థనలలో "మాస్టరు ఫ్లో" అద్భుతంగా దిగివచ్చి సాధకులనందరినీ తన్మయులను జేసింది. మాస్టరు యోగ విశిష్టత – యోగ లక్ష్యం వివరిస్తూ మనం జన్మించింది జీవించడానికి గాని మరణించడానికి కాదు జీవించడం ప్రతి జీవి జన్మహక్కు. అందుకే మాస్టరు గారు ఈ నూతన యోగం జనావళి కందించారు అన్నారు శ్రీ హనుమంతరావుగారు. శ్రీ టి.ఎస్.శాస్త్రిగారు ప్రసంగించిన తర్వాత సాయంత్రం ప్రార్థనానంతరం యోగాన్ని మాస్టరు ఎం.ఎన్.గారు నిర్వహించిన విధానం విశదీకరిస్తూ మాస్టరు ఎం.ఎన్.గారి మహిమలు – లీలలను స్మరిస్తూ శ్రీ హనుమంతరావు గారు తాను వ్రాసిన కీర్తనలు ఆలపించారు. ఈ సమావేశములను యోగా క్షేత్రం, అనంతపురం బ్రాంచి నిర్వాహకులు శ్రీ ఎస్.రామచంద్రయ్య,



C.V.V. (November'09).p65 Shreesai Graphics Finals 11

వారి కుటుంబ సభ్యులు మరియు శ్రీయుతులు మోహనరావు దంపతులు, అశ్వర్థ నారాయణ, చౌడప్ప, కమలమ్మ మొ॥వారు ఎందరో ఆదరంగా నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీ హనుమంతరావు గారితోపాటు వరంగల్లు, సిరోంచ, హైదరాబాద్, హిందుపురం, కొత్తచెర్వు, కల్యాణదుర్గం, అనంతపురం, కర్నూలు, ఏలూరు, పామిడి, ధర్మవరం, బెంగుళూరు మొదలగు గ్రామాల నుండి సుమారు 60మంది పైగా యోగమిత్రులు, ప్రముఖులు పాల్గొన్నారు. శ్రీ హనుమంతరావు గారు శాంతి ప్రార్థన చేయించగా ఈ సమావేశములలో పాల్గొనడానికై అనుకున్న దానికన్నా నెల రోజులు ముందుగా తన అమెరికా పర్యటన ముగించుకొని వచ్చిన శ్రీ టి.ఎస్.శాస్త్రిగారు మంగళహారతి కీర్తనలు గానం చేయగా సుహాసినీలు ఎందరో మాస్టరు సి.వి.వి., ఎం.ఎన్.గార్ల నిలువెత్తు చిత్రపటాలకు కర్పూర నీరాజనం ఇచ్చారు. చివరిగా శ్రీ హనుమంతరావు ప్రసంగిస్తూ డిసెంబరు 09 మాసోత్సవం వరంగల్లులోను, జనవరి 2010 ఫిబ్రవరి మాసోత్సవము వరుసగా విజయవాడ వాసవీనగర్‌లోను, ఏలూరులోను మార్చినెలలో సిరొంచలోనూ నిర్వహిస్తున్నామని యోగ సాధకు లందరూ ఈ మాసోత్సవాలలో పాల్గొని మాస్టరు గారి దివ్యాను గ్రహం పొందవలసినదిగా శ్రీ హనుమంతరావు గారు కోరినారు.

శ్రీ ఎస్.రామచంద్రయ్య గారి వందన సమర్పణతో నవంబరు 09 మాసోత్సవం ముగిసినది.

**– ఎస్.రామచంద్రయ్య**

# "జనరల్ ప్రేయర్"

## ఒక ముఖ్య గమనిక

ఉదయము – సాయంత్రం 6 గం॥లకు చేయు ప్రార్థనే (Practice) జనరల్ ప్రార్థన. మిగతా ప్రేయర్స్, కోర్సుల విషయము ఎలా ఉన్నా, ప్రతి సాధకుడు జీవితాంతము జనరల్ ప్రేయర్ తప్పక చేసికొనాలి. ఏ ప్రేయర్ చేయాలి, ఎలా చేయాలి – అనే విషయములో భిన్నాభిప్రాయములున్నవి. కుంభకోణ ములో మీడియములు యోగములో చేరే సమయములో వారి వద్ద దరఖాస్తు ఫారము పూర్తిచేసి ఎడ్మిషన్ ఫీజు తీసికొనిన తరువాత మాస్టరు గారు ఇనిషియేషన్ ఇచ్చేవారు. ఆ తరువాత, వారి క్రమ సంఖ్యను నోట్ చేయబడిన ప్రేయర్ కార్డు (ఫారమ్) వారికి ఇవ్వబడేది. దానిలో వారు ఆ తరువాత చేసికొనవలసిన 6 గం॥ల ప్రార్థన ఇంగ్లీషులోను తెలుగులోను ముద్రించబడి ఉండేది. ఆ ప్రార్థన "ప్లీజ్ రెక్టిఫై అండ్ డెవలప్ మై సిస్టమ్" – మాస్టర్ గారి డైరీలలో వేరు ప్రార్థనలు కనబడుట లేదు. మైనంపాటి నరసింహం గారు (ఒంగోలు మాస్టరు గారు) యోగ ములో 29.12.1919లో చేరిరి. వారికి ఇవ్వబడిన ప్రేయర్ కార్డులో కూడా ఇదే ప్రార్థన ఉన్నది. ఇప్పుడు చాలా మంది చేయుచున్న ప్రార్థన 'ప్లీజ్ మేక్ మి ఫిట్ టు రియలైజ్ బ్రహ్మం అండ్ లిబరేట్ మి టు ఎటైన్ ఇండిపెండెన్సీ ఇన్ దిస్ లైఫ్' బహుశా ఈ ప్రార్థన మనకు మీడియముల ద్వారా లభించి ఉండవచ్చును.



C.V.V. (November'09).p65 Shreesai Graphics Finals 12

జనరల్ ప్రేయర్ ఎంతసేపు చేసుకోవాలి?

7.12.1914 నాటి మాస్టర్‌గారి డైరీలో ప్రాక్టీస్ ఖచ్చితంగా ఉదయం – సాయంత్రం 6.00 గం॥లు ప్రారంభించవలెనని ప్రాక్టీస్ 45 ని.లకంటే మించి ఉండరాదని, 45 ని.లకు ముందే నమస్కారము వస్తే, ప్రాక్టీస్ ఆపమని, 45 ని.లలోపల నమస్కారము రాకపోతే 45 ని.లు తరువాత ప్రాక్టీస్ ముగించాలని, తెలుపబడింది. 16.1.15 నాటి యం.టి.ఎ. గారి సూచనలలో కూడా, "ఇంకొక విధంగా చెప్పని యెడల – ప్రాక్టీసు టైము ఉదయం 6.00, సాయంత్రం 6.00" అని ఉన్నది. 25.12.18 తేదీన జనరల్ ప్రేయర్ చేసే విధానము మార్పు చేయబడినది. ఈ వివరములు కొంతవరకు, మాస్టర్‌గారి డైరీలోను, మిగతా వివరములు మాస్టర్‌గా కాన్ఫిడెన్షియల్ నోట్స్ (వ్యక్తిగత డైరి)లోను ఇవ్వబడినవి.

"కొత్తగా యోగములో చేరిన వారు మాస్టర్‌గారి నామమును రెండు సార్లు 3 ని.లు ప్రాక్టీస్ 2 ని.లు విశ్రాంతి చొప్పున ఉదయం – సాయంత్రము రెండుపూటలు చేయాలి. ఈ సూచనను పోయిన జూన్ నెల నుండి ఇనిషియేషన్ అయిన వారు కూడా పాటించాలి. (ఇంతవరకు డైరీలో నోట్ చేయబడినవి).

కాన్ఫిడెన్షియల్ నోట్స్‌లో చెప్పబడిన ఇతర అంశములు : "ఏ ప్రాక్టీస్ అయినా చేయబోయే ముందు, మాస్టర్ గారి నామము, లింక్ నేమ్ (గుప్త బహిష్టత్య) ఉచ్ఛరించి, ఆ తరువాత ప్రాక్టీస్ నేమ్ ఒక్కసారి మాత్రమే ఉచ్ఛరించి, వర్కింగ్‌ను పరిశీలించుకుంటూ ఉండాలి.

కాన్వొకేషన్ (ప్రార్ధన) :

మాస్టర్ గారి నామము – మాస్టర్ సి.వి.వి.

లింక్ నేమ్ (లింక్ ఎటాచ్‌మెంట్) : గుప్త బహిష్టత్య ప్రాక్టీస్ నేమ్.

"ప్లీజ్ రెక్టిఫై అండ్ డెవలప్ మై సిస్టమ్. ప్లీజ్ మేక్ మి ఫిట్ టు రియలైజ్ బ్రహ్మం అండ్ ఎటైన్ ఇండిపెండెన్సీ ఇన్ దిస్ లైఫ్".

ప్రతిరోజు ఉదయం – సాయంత్రం 15 నిమిషముల నుండి 30 ని.ల వరకు. దీనిని బట్టి మనము గ్రహించవలసినదేమంటే.

1. జనరల్ ప్రేయర్ 30 నిమిషములు (కనీసము 15 ని.లు) చేయాలి.

2. పైన చెప్పబడిన ప్రార్ధన, జనరల్ ప్రేయర్‌గా చేయాలి.

3. ఉదయం – సాయంత్రం 6 గం.లకు జనరల్ ప్రేయర్ ప్రారంభించాలి.

4. ప్రాక్టీస్‌కు ముందు – మాస్టర్ గారి నామము (మాస్టర్ సి.వి.వి.) లింక్ నేమ్ – 'గుప్త బహిష్టత్య' ఉచ్చరించాలి.

గమనిక : సీనియర్ యోగ సాధకులు శ్రీ అక్కిరాజు విద్యారణ్యులు, ఒంగోలు మాస్టర్ గారి వద్ద 1930లో యోగంలో చేరిన మరియొక సాధకులు కీ.శే. కాశీనాధుని సత్యనారాయణ గార్ల సంయుక్త కృషికి తోడు మాస్టర్‌గారి ఆశీస్సులు తోడుకాగా 1997లో "మాస్టర్ సీ.వీ.వీ., భృక్తరహిత తారకరాజయోగ – కోర్సెస్, ఎడ్జస్ట్‌మెంట్స్, ప్రిన్సిపుల్స్ అండ్ రెగ్యులేషన్స్" అను



C.V.V. (November'09).p65 Shreesai Graphics Finals 13

బృహద్గ్రంధము సైజు (11" × 8" – 443 పేజీలు) ప్రకటింపబడింది. ఇదే పుస్తకము ఆర్డినరి సైజులో 2002, 2009లో పునర్ముద్రించబడింది. నేను ఆ పుస్తకము చూడటం తటస్థించింది. 1997 ఎడిషన్‌లో 40వ పేజీలోను, 2009 ఎడిషన్‌లో 44 పేజీలో 25.12.18 నాడు మాస్టర్ గారు మీడియములకు ఇచ్చిన "సవరింపబడిన ఆదేశములు (Revised Instructions) అను శీర్షిక క్రింద, పైన తెలుపబడిన వివరములున్నవి. దానికి ముందు ఒకటి రెండు పేజీల ముందు కూడా మాస్టర్ గారి కాన్ఫిడెన్షియల్ డైరి – పేజి నంబరు – ఇచ్చి మరికొన్ని విషయములు ఇవ్వబడినవి. ముఖ్యముగా ప్రాక్టీస్ టైమ్ 45 ని.ములు కాక 15 – 30 ని.లు అని మాస్టర్ గారి నామము తరువాత విధిగా లింక్ నేమ్ ఉచ్చరించటము అనేది ఇదే నేను మొదటిసారి తెలుసుకొనటము. దీనిని గురించి ఫోన్‌లో వారితో మాట్లాడినాను. వారిలా అన్నారు 'నేను సత్యనారాయణ గారు కలిసి ప్రేయర్స్ బుక్ సంకలనము చేయునపుడు, వారి వద్ద, కీ.శే. యోగమిత్రులు కవులూరి సీతారామయ్య గారి వద్ద నుండి తాను మాస్టర్ గారి కాన్ఫిడెన్షియల్ నోట్స్ కాపీ సేకరించితినని తెలియచేసినారు. మేమిరువురము అందలి విషయములను సాధకుల ఉపయోగార్ధము 'పీఠిక' (Introduction) లో అక్కడక్కడ నోట్ చేసినాను". కవులూరి శీతారామయ్య గారికి, ఆ నోట్స్ బహుశా ఏ మీడియము వద్దనుండి ఐనా లభించి యుండ వచ్చును. పైన చెప్పబడిన విషయములన్నీ సాధకులకు తెలియ

చేస్తే బాగుండునని తలచి ఈ వ్యాసమును వ్రాయు చున్నాను. అందరు సాధకులు ఇందు సూచింపబడిన పద్ధతిననుసరించుట మంచిదని నా అభిప్రాయము. - రా॥ కృష్ణమూర్తి


Telegrams:— "MASTER" Kumbakonam.
MASTER C. V. VENCASAMI RAO.
666
29-12-19.
YOGA SCHOOL.
DABIR EAST STREET,
Kumbakonam.
PRARTHANA.
MASTER C. V. V.
NAMASKARAM
Please Rectify
and develop
my system.
ప్రార్థన
మాస్టరు సి. వి. వి.
నమస్కారము.
నా శరీరప్రకృతిని స్వస్థతచేసి
ఉద్ధరింప వేడుచున్నాను.
Back side of the card
M. Narasimham.

Telegrams:— "MASTER" Kumbakonam.
MASTER C. V. VENCASAMI RAO.
YOGA SCHOOL.
DABIR EAST STREET,
Kumbakonam.
PRARTHANA.
MASTER C. V. V.
NAMASKARAM
Please Rectify
and develop
my system.
ప్రార్థన
మాస్టరు సి. వి. వి.
నమస్కారము.
నా శరీరప్రకృతిని స్వస్థతచేసి
ఉద్ధరింప వేడుచున్నాను.
Date 30-3.20
5-35 P.M.
ack side of the card
Initiation No. 615
Name. V. Rudrapathi Pillai
Date 30-3.20

## మాస్టర్ సి.వి.వి. యోగ ఫ్రెండ్స్ సొసైటి, గుంటూరు వారి డిసెంబర్ కాల్

31వ తేది ఉదయం 6 గం॥ల ప్రార్థనతో ప్రారంభమై సాయంత్రం 6 గం.ల వరకు మాస్టర్స్ నామము సెకండ్స్ రెగ్యులేషన్, మధ్యాహ్నం మెరిడియన్ రాత్రి మెరిడియన్ చేశాము.



C.V.V. (November'09).p65 Shreesai Graphics Finals 14

చంద్ర గ్రహణం రాత్రి 12-21ని నుంచి 1-25ని వరకు లూనార్ ఎక్లిప్స్ కోర్సు చేశాము. ఉదయం 140, సాయంత్రం 130 మంది సాధకులు పాల్గొని డిసెంబర్ కాల్ జయప్రదంగా అరండల్‌పేట 3వ లైను సంస్కృత కళాశాలలో, ఆడిటర్ శ్రీనివాస మూర్తిగారు మేము సమన్వయంగా నిర్వహించినాము. జనవరి 1 ఉదయం ప్రార్థనతో డిసెంబర్ కాల్ పూర్తి చేసినాము.

జనవరి 15వ తేది సూర్యగ్రహణం సందర్భంగా మా యోగా సెంటర్ నాయుడు కాలేజిలో సుమారు 105 మంది సాధకులతో సోలార్ ఎక్లిప్స్ కోర్సు, మాస్టరుగారి నామముతో సెకండ్స్ రెగ్యులేషన్ చేశాము. సాధకులందరికీ భోజనము, ఉదయం సాయంత్రం ఫలహారము ఏర్పాటు చేసినాము.

### ఒక మహాత్ముని దివ్య సందేశము

విధి (జీవిత గమ్యము) :

1. నీ ఆలోచనల విషయములో జాగరూకుడవై ఉండుము. ఏలనన, అవి వాగ్రూపముగా ప్రకటింపబడును.
2. నీ ఆలోచనలను మాటల ద్వారా తెలుపునపుడు నీవు ఉపయోగించు పదముల విషయములో జాగ్రత్త వహించుము. ఎందుకన శబ్దరూపముగా బయల్వెడలిన ఆలోచనలు కార్యరూపము దాల్చును కనుక.
3. అవివేకముగా నీవు చేయు పనులు నీ అలవాటుగా మారును కనుక, నీవు చేయు పనుల విషయములో జాగ్రత్త వహించుము.
4. అప్రియమైన నీ అలవాట్లే నీ శీలము (నైజము)గా రూపొందును కనుక, నీ అలవాట్ల విషయములో మిక్కిలి శ్రద్ధ వహింపుము.

5. అందుచే నీ నడవడి (గుణగణములు) విషయములో మిక్కిలి జాగరూకుడవై ఉండుము. లేనిచో నీ గమ్యమే నిరక్షర మౌతుంది. నీ జీవితము చుక్కాని లేని ఓడగా మారుతుంది.

ఈ నూతన సంవత్సరములో మనము సత్యము నిత్యమునగు జీవిత లక్ష్యము నేర్పరచుకొని, సత్యపథములో ఆ గమ్యము చేరునట్లు అనుగ్రహించుమని భగవానుని మేము కోరుచున్నాము, ప్రార్థించుచున్నాము. శుభాకాంక్షలతో...

యోగమిత్రులు

**ఆచంట హనుమంతరావు, శ్రీమతి లక్ష్మి**

## 1909 డిసెంబర్ యోగ కాన్ఫరెన్స్, పిడుగురాళ్ళ

1909, డిసెంబర్ 2వ తేదీన, మాస్టర్ యం.బి.యస్. గారి జన్మదిన సందర్భముగా పిడుగురాళ్ల యోగ స్కూలులో ప్రత్యేక ప్రార్థనా సమావేశములు ఘనంగా జరిగినవి. కొన్ని స్పెషల్ ప్రేయర్స్, ఎర్త్ మోల్డింగ్ ప్రిన్సిపుల్స్, ప్రాక్టీస్ చేయటం జరిగింది. డిసెంబర్ 29, 30, 31వ తేదీలలో సంవత్సరాంతమున జరిగే ప్రార్థనా సమావేశములు జరిగినవి. దాదాపు 70 మంది యోగ సాధకులు, ఉత్సాహముతో ఆ మూడు రోజులు ప్రార్థనలలో పాల్గొన్నారు. 29వ తేదీన కుజ రెగ్యులేషన్స్‌లో లింక్ నేమ్, మొదటి, చివరి ప్రేయర్స్ మాస్టర్స్ ఎడ్జస్ట్‌మెంట్ కోర్సులో కొన్ని ప్రేయర్స్, మాస్టర్ గారు భూమికి త్వరలో రావాలని, మైక్రోబ్ మెర్క్యురి మాన్యుఫేక్చర్డ్ అనే ప్రేయర్, విశ్వములో తగు



C.V.V. (November'09).p65 Shreesai Graphics Finals 15

మార్పులు జరగాలని, ఇన్నొవేషన్, సాధకుల డెవలప్‌మెంట్ కొరకు స్పెషల్ Adjustment (ఎడ్జస్ట్‌మెంట్), ప్రేయర్ చేయటం జరిగింది. మధ్యాహ్నము 4 గం. 7 Adjustments, 13 ప్లేనెటరి ఫోర్సెస్, సాయంత్రం 7.30 నుండి 9.00 వరకు 'M' ఫారిన్ మేటర్ ఇవేపొరేషన్ కొరకు, M కోర్సులో 1192, 1021, 1191, 1189, 1199 ప్రార్థనలు చేశారు. 30వ తేదీన, బుధ రెగ్యులేషన్స్‌లో కొన్ని నామములు, 60 బ్రీతింగ్ ప్రిన్సిపుల్స్, మైత్రి లైఫ్ లెవెల్స్ (47 ప్యూర్ లెవెల్స్ – ప్రార్థనలలో సాధకులు పాల్గొనిరి. మూడవ రోజు 31వ తేదీన గురు రెగ్యులేషన్స్‌లో కొన్ని ఎంపిక చేయబడిన నామములు, ఎర్త్ మోల్డింగ్ ప్రిన్సిపుల్స్, ఆరోగ్య ప్రార్థనలు చేయటం జరిగింది. రాత్రి 9.00 గంటలకు విశ్వ శాంతి కొరకు చేయబడిన శాంతి ప్రార్థనతో, డిసెంబర్ కాన్ఫరెన్స్ ప్రార్థనా సమావేశములు పూర్తి ఐనవి. రాత్రి 11.45 నుండి 12.24 వరకు న్యూ ఇయర్ రెగ్యులేషన్ ప్రేయర్, మెరిడియన్ ప్రేయర్, చంద్ర గ్రహణము (Lunar Eclipse) నకు సంబంధించిన 12 ప్రేయర్స్ ప్రాక్టీస్ చేయటం జరిగింది. నూతన సంవత్సరములో మానవులందరు మాస్టర్ గారి అనుగ్రహము వలన, సుఖ సంతోషములతో వర్ధిల్లాలనే సంకల్ప పూర్వక ప్రార్థనతో ఆ రోజు 1.30 గంటలకు యోగ కార్యక్రమములు ప్రశాంతముగా ముగిసినవి.

సెక్రటరి

సత్యయోగ సాధక మండలి

యోగ స్కూలు, పిడుగురాళ్ల.

# M.T.A. LETTERS

**(Contd. from 2-09)**

Kumbakonam,
26-12-10.

Master of F, Society,

I think that it would be much more better if you please advise your daughter to go to you once more when their trip to Madras, I regret to say for that you have not given instructions. Anything as to the particulars of their instructions as per my instructions duly drawn in the past. Even though I may be bound to announce all my hearty thanking anticipations to say directly all my communications to the mediums for which I have not done in my act, as they are not yet developed to that stage ; and also the contract of the Society denies to give direct communication, because there is a Master in the Society. So, I hope, that if you please instruct once more as per my vide instructions for which you will please advise them to do.

Excuse me also if you find anything wrong in my suggestion.

For the mental there should be vision forming sight. But nil here, so, take precaution to advise him at once.

Pupil S.S.
For Master.

M.T.A.

10.20 P.M.



C.V.V. (November'09).p65 Shreesai Graphics Finals 16

Kumbakonam,
26-12-10.

Master of F, Society,

From the effect of your practise, I now observed something from the experience which you have derived from me, however I cannot say anything but the structure of the system has now been developed to stand in the platform of the opinion to commensurate all with a sudden appearance, for which I once more note that the opinions which you now desire from me, to clear all I can say that the practise should get an experience with you in order that you may scientify yourself that development has been derived from that effect. This shows with the formulae of the problem. So, the better lenience which you all should show is the same experience which is experimental to you all to show for further advantageous. But not in the list to say about the same, that it is in my control. But the practice may give you evidence what power and how far you have reached, what mode of talking (working) is passing on in each body, through the same you should further up.

M.T.A.

I cannot say anything about that Nerve. But I can talk orally with you.

M.T.A.

Kumbakonam,
26-12-10.

Your principle of working should be carefully attended to so that the work which you have undertaken can be studied from the minutest point to the

zenith of its reach. Take care i.e., not an ordinary task but a task full of responsibility i.e. to say keen observation and culture is essential also each and every one of my society i.e., (Friendly Society) should take the responsibility of representing one of my Society so as to attain a knowledge to effect me with my attempt of the work mentioned before. Each has his own duty to I allowed you to act as the circumstances may be but you students having come to a stage of the college course should be careful and punctual. Need not add more. Each will have a special study and it will be stated in course of time personally through the pupil.

Venka has told you about a subject regarding the methods how to guide your development please ask pupil to attend to it. M.T.A.

C.V.V.

For Master dictated by M.S. M.T.A.

5-25 P.M.

Kumbakonam,
26-12-10.

I am glad to inform you for the information which I have received through one medium who has got the touch of the Nirvanic plane for the bold venture of applying to me to give my notions of replies to the various querries put by me. Although he has developed himself so as to grasp the points of higher topics which is attracting to the brain notions of developing in different forms. The main objects of the mediums who has got the touch of higher planes should have the boldness of doing things in order to



C.V.V. (November'09).p65 Shreesai Graphics Finals 17

obtain a fruit which is so pleasant as a man be not be able to get it so also he should culture his thought powers without any depression. Although the temper of notions of developing their stages in one line of helping to the public of the Society they should show that fruit gradually in the line they have developed. Regarding the mediums who has got the touch in the Buddhic plane should develope that plane in order to be useful to work out or to solve the different problems which would be useful to all. The mediums who has got the touch in the mental should develop in the line which they are developed until now. There is no use of idling away the precious time you should be doing some work or other in culturing the knowledge.

Regarding the development of the Master I need hardly say anything as he is in the stage of solving the problems by his thought power. As the control of mind practise is over you may try as to what limit you have attained and further development of the eye sight vision and phono is being under development and that too is going to be finished early.

Rest in my next by pupil. M.T.A.

C.V.V.

For Master.

5-35 P.M.

Kumbakonam,
26-12-10.

Regarding the development of the mediums let them be working in the line they have directed to work commanded by me and for the future arrangements. I shall give you latter on in course of time.

Ask Sreenivasan medium to work out the principle which was adopted now for the use of picking the records from the mental and gradually from the Buddhic for taking out the informations for the publishing the instructions which I am going to give him in course of time. Let him have the consolation of mind before he begins to do. M.T.A.

Ask Sreenivasan to write and I will dictate him some more information. M.T.A.

C.V.V.
For Master.

Kumbakonam,
26-12-10.

To

The Master of F Society,

From the effect of the 7th inspection I now conclude that the foreign opinion of the mediums are standing to culture their sense, so let me give lenience to advise them to practise in another planes according to their practise. So, I hope that mediums may be developed to the cultured height. M.T.A.

## MTA నుండి మీడియములకు సూచనలు - సలహాలు, ఆజ్ఞలు - అనుజ్ఞలు

(Contd. from 5- 2009)

ఈ కోర్సులు చేయాలని కృతనిశ్చయులైనవారు రోజుకు ఒక్కసారి, సాయంత్రం ప్రేయర్లకు తప్పకుండా రావాలి.

రోజూ సాయంత్రం రానివారు సొసైటీ నుండి శాశ్వతంగా బహిష్కరించబడతారు. కనుక, ప్రతిఒక్కరూ వాళ్ళ తప్పులు



C.V.V. (November'09).p65 Shreesai Graphics Finals 18

సరిదిద్దుకోవాలి. యెలాంటి అసూయకు తావివ్వకూడదు, నిష్కల్మషంగా వుండాలి, నిర్మల హృదయంతో వుండాలి.

ప్రాక్టీసు మొదలుపెట్టగానే మనకు స్వాతంత్ర్యం వస్తుందనే ఆలోచనకు తావివ్వకూడదు. దానిని పూర్తిగా తుడిచివేయాలి.

అత్యంత శ్రద్ధతో ప్రాక్టీసు చేయాలి. ఎవరినీ హేళన చేయకూడదు.

పూర్వకాలంలో శిష్యులు తమ గురువు చెప్పినదానిని ఆచరిస్తూ, సత్య తత్పరతతో తపస్సు చేశారు. అదేవిధంగా, మీ మాస్టరుగారు చెప్పింది మీరు పాటిస్తే, యీ యోగం గొప్పతనమేమిటో మీకు తెలుస్తుంది.

ఈ యోగ ప్రాక్టీసు గురించి యింకా యింకా చెప్పడానికి నేను సిద్ధంగా వున్నాను.

మీరు చేస్తున్న మాదిరిగా విలువైన సమయాన్ని వృధా చేయటానికి తెలివితక్కువగా యీ యోగం ఆరంభించబడలేదు.

సీతారామన్ యిచ్చే సూచనలను పాటించడానికి మీ మాస్టరుగారికి నేను పర్మిషను యిచ్చాను.

ప్రాక్టీసులో యేడు దశల వరకు సీతారామన్ గమనించగలుగుతున్నాడు. సొసైటీ ఆవరణను దాటేటపుడు, తన ప్రాక్టీసు ఫలితాన్ని సొసైటీలోనే వదిలేసి వెళ్తున్నాడు. సొసైటీకి అతను యెలాంటి ద్రోహమూ చేయడంలేదు.

సొసైటీ ఆవరణ వదలిన తర్వాత, సొసైటీ ఆస్తిని తన వెంట తీసుకువెళ్ళే అలవాటు అతనికి లేదు. (అంటే సొసైటీ ఆవరణ వదలిన తర్వాత, ప్రాక్టీసు గురించి ఆలోచించడం గానీ,

యింటి వద్దే ప్రాక్టీసు చేయడంగానీ అతను చేయడు. M.T.A. ఈ లైనును యిచ్చింది దీని కోసమేనా?)

పై విషయాలన్నీ మీడియములందరికీ వివరంగా తెలియ చేయాలి. M.T.A.

కుంభకోణం

23-10-1912

## మీడియముల అప్లికేషనుకు నకలు

దివ్య పురుషులు యీ సొసైటీకి ఫ్రెండ్సు సొసైటీ అని పేరుపెట్టారు. ఆనాటి నుండి యీనాటి వరకు వాళ్ళు పెట్టిన నియమనిబంధనలు పాటించే వారినందరినీ యీ సొసైటీలోకి చేర్చుకోవడం జరిగింది. అయినప్పటికీ, మీడియముల పరంగా కొన్ని పొరపాట్లు దొర్లాయి.

దీనివలన, మీడియముల మధ్య విభేదాలు, పరస్పరం అనుమానాలు పొడసూపాయి. దానితో మా మధ్య సఖ్యత దెబ్బతిన్నది. ఏం జరిగిందీ మాకు తెలుస్తూనే వుంది. కానీ, మమ్మల్ని మేము చక్కదిద్దుకోలేకపోయాము. దివ్య పురుషుడు మా పొరపాట్లు యెత్తిచూపి, మమ్మల్ని సక్రమ మార్గంలో పెట్టాడు. ఇపుడు మేము బాగుపడినాము. ఇక మీదట మా మధ్య మాకు అభిప్రాయబేధాలు, కోపం, అసూయ మొదలైనవి వుండవు. సొసైటీలోని మిత్రులపట్ల యెలాంటి అరమరికలు వుండవు. ఇతరులకు యిబ్బంది కలిగేలా మేము ప్రవర్తించము. అత్యంత భక్తితో మేము మా గురువుగారికి నమస్కరిస్తున్నాము. సత్యానికి



C.V.V. (November'09).p65 Shreesai Graphics Finals 19

భిన్నంగా యేదీ చేయము. సొసైటీ పద్ధతులకు అనుగుణంగానే మేము యెల్లప్పుడూ ప్రవర్తిస్తాము. మేము సంతకం చేస్తున్నాము.

13 సంతకాలు : 1. టి. హబిళయ్య, 2. వి. రామచంద్రన్, 3. సి.ఏ. శంకరశాస్త్రి, 4. సి.వి. వెంకటరామ్, 5. సి. రాధా కృష్ణన్, 6. కె. సీతారామన్, 7. పద్మనాభ అయ్యరు, 8. వి. సుందరేశన్, 9. టి.యస్. సుందరేశ్ అయ్యరు, 10. ఆర్. రాజారావు, 11. బి.యస్. కృష్ణమూర్తి, 12. సుందరేశ శాస్త్రి (27-10-1912), 13. ధర్మ దీక్షితార్ (3-11-1912).

5-11-1912 మీడియముల గురించి

మీలో కొంతమందికి నేను బహిష్కరణ శిక్ష విధించాను. ఆనాటి నుండి శిక్షా కాలం పూర్తయే వరకు మీరు యెలాంటి ప్రాక్టీసు చేయలేదు. దీనివలన నూతన సృష్టి విధానం గురించీ కొన్ని ముఖ్యమైన విషయాలు మీకు తెలియలేదు.

మీకు దారిచూపి, మిమ్మల్ని పైకి తీసుకురావడం కోసం, సృష్టి క్రమం యొక్క బాహ్య, ఆంతరిక వికాసాలకు సంబంధించిన ప్రాక్టీసు కోర్సులు యిచ్చాను. వాటిని గురించి వివరంగా చెప్పాను.

ఆపైన, అత్యుత్తమ జ్ఞాన సూత్రాలను మాస్టరుగారి ద్వారా విపులంగా చెప్పాను. మీరు యెలాంటి వుత్సాహం కనబరచలేదు. బహిష్కరణ లాంటివి సృష్టిలో సర్వసాధారణమనీ, అది మీ కర్మఫలమనీ సరిపెట్టుకున్నారు.

మీరందరూ యీ విధంగా అనుకొంటూ వుంటే! మీకు నేను యేమి విలువ యివ్వాలి?

వినమ్రత, ధర్మవర్తనం కలవారుగా మీరు బయటికి కనిపిస్తారు. బహిష్కరణతో మీ ఆంతరిక ప్రవృత్తికీ, బాహ్య ప్రవర్తనకూ మధ్యనున్న వైరుధ్యం బయటపడింది. ఆ పైన కోపం తన్నుకుని బయటకు వచ్చింది. ఇదంతా చూసిన తరువాత కూడా మీరు ధర్మవర్తనం కలవారని అనడం యే మాత్రం సబబు కాదు.

మిమ్మల్ని నేను క్షుణ్ణంగా పరిశీలించాను. యోగ లక్ష్యాన్ని సాధించే దృఢ సంకల్పం మీకు లేదని మీ ప్రవర్తన వలన నాకు తేలింది. తప్పుదారినపోతే మన గతి యేమవుతుంది అనే భయం కూడా మీకు లేదు.

మాస్టరుగారు దయార్ద్ర హృదులు, సమయం వచ్చినప్పుడు సరయిన మోక్షమార్గం తప్పక చూపిస్తారు అని మీరు తేల్చుకున్నారు. ఆ సంగతి నాకు తెలుసు.

అందుచేతనే, పై దురభిప్రాయం వున్న మీడియములను చక్కదిద్దటానికి తగిన నియమ నిబంధనలు యేర్పరచాలని నేను నిర్ణయించుకొన్నాను. M.T.A.

14-11-1912 సా॥ 6-45 మీడియముల గురించి :

26-12-1912న జరిగే మీడియముల సెలక్షను అయిపోయే వరకు, వాళ్ళు యెవరికి వారు ప్రాక్టీసు చేసుకునే పద్ధతిని యిస్తున్నాను.

తంజావూరు జిల్లా మీడియములందరూ యీ యోగ మహిమను తెలుసుకోవాలి. ప్రతి మీడియము తన గమనికలో



C.V.V. (November'09).p65 Shreesai Graphics Finals 20

ఒక్క ట్రూత్‌ను మాత్రమే గ్రహించాలి. ఎప్పటికయినా ట్రూత్‌ను మాత్రమే గ్రహించాలని వాళ్ళు స్థిరంగా నిర్ణయించుకోవాలి. వాళ్ళ నిర్ణయాన్ని బట్టి, సెలక్షను రోజున వాళ్ళ ప్రశ్నలకు సమాధానాలు వస్తాయి.

గమనికలో అనుభూతికి అందిన ట్రూత్‌ను పాటించాలనే నిర్ణయం వాళ్ళు తీసుకోవాలి. ఏ నిర్ణయం తీసుకొనని వాళ్ళను సెలక్షను రోజున శాశ్వతంగా బహిష్కరించడం యీ రోజు నేను తీసుకున్న నిర్ణయం.

ముఖ్యమైన గమనిక :

1) ఈ యోగ ప్రాక్టీసు యెందుకు చేస్తున్నదీ మీరు నిశ్చయంగా తెలుసుకోవాలి.

2) మోక్షమంటే యేమిటో మీరు తెలుసుకోవాలి.

3) ఈ భూమి మీద మీరు యెందుకు జన్మించినదీ మీరు తెలుసుకోవాలి.

4) భౌతికంగా, ఆధ్యాత్మికంగా యెలా మెలగాలో మీరు నిర్ణయించుకోవాలి.

5) భౌతిక, ఆధ్యాత్మిక రంగాల మధ్య తేడాలను మీరు తెలుసుకోవాలి.

6) "మనం"ను జాగ్రత్తగా పరిశీలించితే, మనకూ సృష్టి కర్తకూ మధ్య తేడా స్పష్టమవుతుంది. "మనం"కు లోపల ఉన్నది ఒకటే. "మనం"కు పైన వున్నది ఒకటే. ఈ రెండిటి మధ్య తేడాను నిశితంగా తెలుసుకోవాలి.

7) మీ కుటుంబంలోనే సభ్యులుగా మీ తల్లి, తండ్రి, కొడుకు, మనవడు యెలా జన్మించారు? గతంలో వారితో మీకున్న సంబంధం యేమిటి? ఇవి మీరు తెలుసుకోవాలి. ***(సశేషం)***